**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ.01.01.2026** **సమయం. 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. దేశంలో సానుకూల మార్పు కోసం లభించిన గొప్ప అవకాశం ఆర్టీఫిషియల్ ఇంటలిజెన్స్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.
2. సాయుధ దళాలకు అత్యాధునిక సాంకేతికతను అందించడం ద్వారా దేశ స్వదేశీ సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు డిఆర్ డివో కృషి చేస్తోందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.
3. దేశంలోనే మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలు త్వరలో గువహటి-కోల్ కత్తా మధ్య ప్రారంభమవుతుందని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు.
4. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఈ రోజు దేశవ్యాప్తంగా వాయిస్ ఓవర్ –వైఫై సేవలను ప్రారంభించినట్లు ప్రకటించింది.

……………………………………………………………………

**EVE PREZ –SOAR**

భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వేగంగా ఎదుగుతోందని, ఈ క్రమంలో కృత్రిమ మేధ  దేశ ఆర్థిక వృద్ధికి చోదక శక్తిగా మారుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో 'సోర్ - స్కిల్లింగ్ ఫర్ ఏఐ రెడీనెస్' (SOAR) కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సదస్సులో రాష్ట్రపతి ద్రౌపది  ముర్ము ప్రసంగించారు. ఏఐ అనేది కేవలం ఒక సాంకేతికత మాత్రమే కాదని, దేశంలో సానుకూల మార్పు కోసం లభించిన గొప్ప అవకాశమని రాష్ట్రపతి పేర్కొన్నారు. రాబోయే దశాబ్దంలో దేశ స్థూల దేశీయోత్పత్తి,

ఉపాధి, ఉత్పాదకతలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. దేశంలో ఏఐ నైపుణ్యం కలిగిన నిపుణులను తయారు చేయడంలో డేటా సైన్స్, ఏఐ ఇంజనీరింగ్, డేటా అనలిటిక్స్ వంటి విభాగాలు ప్రధాన భూమిక పోషిస్తాయని వెల్లడించారు.

బైట్...

వివిధ రంగాలలో కృత్రిమ మేధ ప్రాముఖ్యత వేగంగా పెరుగుతున్నందున, ప్రతి ఒక్కరూ ఈ సాంకేతికతను నేర్చుకోవడం అత్యవసరమని రాష్ట్రపతి స్పష్టం చేశారు. వివిధ సంస్థలు, పరిశ్రమలు, విద్యా సంస్థల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ సాంకేతికతను ఉపయోగించటంతోపాటు, బాధ్యతాయుతమైన భవిష్యత్తును నిర్మిస్తోందని వివరించారు.

............NSD

**RAJNATH - DRDO DAY**

'ఆపరేషన్ సిందూర్' సమయంలో డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన ఆయుధాలు పోషించిన నిర్ణయాత్మక పాత్ర, జాతీయ ప్రయోజనాలను కాపాడటంలో ఆ సంస్థకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. డీఆర్‌డీఓ 68వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు న్యూఢిల్లీలోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి.. సాయుధ దళాలకు అత్యాధునిక సాంకేతికతను అందించడం ద్వారా భారత్ స్వదేశీ సామర్థ్యాలను బలోపేతం చేసినందుకు డీఆర్‌డీఓను ప్రశంసించారు. ఆపరేషన్ సమయంలో డీఆర్‌డీఓ పరికరాలు అద్భుతంగా పనిచేశాయని, ఇది సైనికుల మనోధైర్యాన్ని మరింత పెంచిందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన 'సుదర్శన చక్ర' నిర్మాణంలో డీఆర్‌డీఓ కీలక పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే దశాబ్ద కాలంలో దేశంలోని కీలక ప్రాంతాలకు పూర్తిస్థాయి వైమానిక రక్షణ కల్పించేలా 'ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్'లను రూపొందించే బాధ్యతను డీఆర్‌డీఓ చేపట్టిందని మంత్రి పేర్కొన్నారు. వీలైనంత త్వరగా ఈ లక్ష్యాన్ని సాధించేందుకు డీఆర్‌డీఓ కృషి చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ............NSD

**RAJNATH -B'DESH HIGH COMMISSION**

ఇదిలా ఉండగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్‌ను సందర్శించారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి, బీఎన్‌పీ (BNP) అధ్యక్షురాలు బేగం ఖలీదా జియా మరణం పట్ల దేశం తరపున తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సంతాప పుస్తకంలో సంతకం చేసినట్లు రక్షణ మంత్రి సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో భారత్ ఆమె కుటుంబ సభ్యులకు, బంగ్లాదేశ్ ప్రజలకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

............NSD

**VAISHNAV - VANDE BHARAT**

దేశంలోనే మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలు త్వరలో గువహటి - కోల్‌కతా మధ్య ప్రారంభమవుతుందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాబోయే 15 నుండి 20 రోజుల్లోపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభిస్తారని తెలిపారు. స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన ఈ వందే భారత్ స్లీపర్ రైలుకు సంబంధించిన తుది హై-స్పీడ్ ట్రయల్స్ ను భారతీయ రైల్వే విజయవంతంగా పూర్తి చేసిందని మంత్రి వెల్లడించారు. వెయ్యి నుండి పదిహేను వందల కిలోమీటర్ల దూరప్రయాణాల కోసం ఈ 16 కోచ్‌ల స్లీపర్ రైలును అభివృద్ధి చేసినట్లు ప్రకటించారు. సౌకర్యవంతమైన స్లీపర్ బెర్త్ లు, ఆటోమేటిక్ డోర్లు, ఆధునిక శౌచాలయాలు వంటి అత్యాధునిక ప్రయాణీకుల వసతులు ఇందులో ఉన్నాయని తెలిపారు.

**S/B అశ్వినీ వైష్ణవ్**

............NSD

**VANDEMATARAM - AKASHVANI**

ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (CEO) గౌరవ్ ద్వివేది ఈరోజు న్యూఢిల్లీలోని ఆకాశవాణి భవన్‌లో జాతీయ గీతం 'వందేమాతరం' కి సంబంధించి రెండు కొత్త వెర్షన్లను ప్రారంభించారు. ఆకాశవాణి రూపొందించాలని ప్రతిపాదించిన 25 సంగీత వెర్షన్లలో ఇవి మొదటి

రెండు. వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవంలో భాగంగా వీటిని డిజిటల్ రూపంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ద్వివేది మాట్లాడుతూ.. వందేమాతరం అనేది కేవలం స్వాతంత్ర్య ఉద్యమ గీతం మాత్రమే కాదని, దేశ ఐక్యతకు, సమగ్రతకు నిరంతర చిహ్నమని కొనియాడారు. వివిధ సంగీత శైలులలో రూపొందించిన ఈ వెర్షన్లు పౌరులపై గొప్ప ప్రభావాన్ని చూపుతాయని, దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు. దేశప్రజలు వందేమాతర గీతాన్ని కేవలం పాటగా మాత్రమే కాకుండా ఒక నినాదంగా స్వీకరించారని అన్నారు.

**(S/B: గౌరవ్ ద్వివేది)**

…………NSD

**BSNL - VO WIFI**

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బి.ఎస్.ఎన్.ఎల్) ఈరోజు దేశవ్యాప్తంగా వాయిస్ ఓవర్ వైఫై (Vo WiFi) సేవలను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ సేవలు ఇకపై దేశంలోని అన్ని టెలికాం సర్కిళ్లలోని బి.ఎస్.ఎన్.ఎల్ కస్టమర్లందరికీ అందుబాటులో ఉంటాయని సమాచార మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది సిగ్నల్ తక్కువగా ఉన్న ప్రాంతాలలో కూడా అంతరాయం లేని, అధిక నాణ్యతతో కూడిన అనుసంధానాన్ని అందిస్తుందని తెలిపింది. మొబైల్ సిగ్నల్ బలహీనంగా ఉన్న ఇళ్లు, కార్యాలయాలు, బేస్మెంట్లు, మారుమూల ప్రాంతాలలో వైఫై నెట్‌వర్క్ ద్వారా వాయిస్ కాల్స్ చేయడమే కాకుండా మెసేజ్‌లు పంపుకోవడానికి కూడా ఈ సాంకేతికత వీలు కల్పిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలకు ఈ సేవ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

…………NSD

**DEFENCE - VICE CHIEF**

ఎయిర్ మార్షల్ నాగేష్ కపూర్ ఈరోజు భారత వైమానిక దళ వైస్ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన 39 ఏళ్లకు పైగా కమాండ్, ఆపరేషనల్, ఇన్‌స్ట్రక్షనల్, స్టాఫ్ విభాగాల్లో రకరకాల హోదాల్లో పనిచేసి కీలకమైన వ్యూహాత్మక, దౌత్యపరమైన బాధ్యతలు నిర్వహించారని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రస్తుత బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆయన ట్రైనింగ్ కమాండ్‌కు, ఆ తర్వాత సౌత్ వెస్ట్రన్ ఎయిర్ కమాండ్‌కు ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా పనిచేశారు. దేశానికి నాలుగు దశాబ్దాల పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ చేసిన ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ నుండి నాగేష్ కపూర్ బాధ్యతలు స్వీకరించారు.

............NSD

## NHAI- KYV CARDS

వచ్చే నెల 1వ తేదీ నుండి జారీ చేసే అన్ని కొత్త ఫాస్టాగ్ (FASTag)ల కోసం కార్లకు ఇచ్చే 'నో యువర్ వెహికల్' (KYV) కార్డులను నిలిపివేస్తున్నట్లు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (NHAI) ఈరోజు ప్రకటించింది. ప్రజల సౌకర్యాన్ని పెంచడానికి, ఫాస్టాగ్ యాక్టివేషన్ తర్వాత హైవే వినియోగదారులు ఎదుర్కొంటున్న వేధింపులను తొలగించడానికి ఈ చర్య తీసుకున్నట్లు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఫిర్యాదులు అందిన ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే KYV అవసరమని, ఎటువంటి ఫిర్యాదులు లేని పక్షంలో ప్రస్తుతం ఉన్న కార్ల ఫాస్టాగ్‌లకు KYV అవసరం లేదని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

............NSD

### PIB FACT CHECK - TAX

10 లక్షల రూపాయలు దాటిన బ్యాంక్ లావాదేవీలపై ప్రభుత్వం 85 శాతం పన్ను విధించిందంటూ సామాజిక మాధ్యమంలో వస్తున్న వార్తలు అవాస్తవమని ప్రభుత్వం తెలిపింది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (PIB) వాస్తవ తనిఖీ విభాగం ఈ ప్రచారం అబద్ధమని స్పష్టం చేసింది. ఆదాయపు పన్ను అనేది కేవలం సంపాదన మీద మాత్రమే విధిస్తారని, లావాదేవీల మీద కాదని వివరించింది. 10 లక్షల రూపాయల కంటే ఎక్కువ బ్యాంక్

లావాదేవీలపై ఎటువంటి పన్ను విధించే నిబంధన ఆదాయపు పన్ను చట్టంలో లేదని తెలిపింది. పౌరులు ఇటువంటి నకిలీ వార్తల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సమాచారం కోసం అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని PIB కోరింది.

............NSD

**INDIA PAK NUCLEAR LIST**

భారత్, పాకిస్థాన్ దేశాలు తమ వద్ద ఉన్న అణు కేంద్రాల జాబితాను ఈరోజు పరస్పరం మార్చుకున్నాయి. ఇరు దేశాల మధ్య ఉన్న 'అణు కేంద్రాలపై దాడుల నిరోధక ఒప్పందం' కింద ఈ మార్పిడి జరిగింది. న్యూఢిల్లీ, ఇస్లామాబాద్‌లలో దౌత్య మార్గాల ద్వారా ఏకకాలంలో ఈ జాబితాలను అందజేసుకున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఒప్పందం ప్రకారం, ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీన రెండు దేశాలు తమ అణు స్థాపనలు, కేంద్రాల వివరాలను ఒకరికొకరు తెలియజేసుకోవాలి.

............NSD

**GAURAV** **EP-I**

**01-01-2026**

**EVE. PREZ - SOAR**

President Droupadi Murmu today said that India is rapidly progressing towards becoming the world's third-largest economy, and Artificial Intelligence is emerging as a growth driver for the Indian economy. The President said this while addressing a special programme under SOAR-Skilling for AI Readiness, in Rashtrapati Bhawan today. During the event, President Murmu said that AI is not just a technology but an opportunity for positive change in India. She emphasized that AI will play a significant role in the country's GDP, employment, and overall productivity in the coming decade. She noted that, skills such as data science, AI engineering, and data analytics will play a crucial role in developing the country's AI talent pool.

**(BYTE- PRESIDENT MURMU- <https://x.com/rashtrapatibhvn/status/2006608033414304247?s=20> )**

The President Murmu said that for a young nation like India, AI is not just a technology, but a tremendous opportunity for positive change. The President said, the importance of artificial intelligence is rapidly growing across various sectors and it has become essential for everyone to learn the technology. She added that the central government, in collaboration with various institutions, industry partners, and academia, is ensuring that India not only adopts technology but also shapes a responsible future through it.

During the event, the President conferred AI certificates upon learners, including students and Members of Parliament and launched the national awareness campaign named Skill The Nation Challenge. She said, the objective of this challenge is to promote awareness of AI and foster economic self-reliance. The President expressed hope that the initiative would be crucial in empowering millions of learners, enhancing their skills, and preparing a future-ready workforce in the country. The President also inaugurated the IGNOU Regional Centre and Skill Centre at Rairangpur in Odisha, virtually.

Union Minister for Education Dharmendra Pradhan and Minister of State for Skill Development and Entrepreneurship and Education Jayant Chaudhary were present at the event.

**<><><> VISHNU/AKSHIT/1523 HRS**

**GAURAV EP-I 01.01.2026**

**VANDE MATARAM-AKASHVANI**

The Chief Executive Officer, CEO of Prasar Bharati Gaurav Dwivedi today launched two versions of the national song Vande Mataram at Akashvani Bhawan in New Delhi. These are the first two renditions from the proposed set of 25 musical versions of the song to be presented by Akashvani. The versions were digitally released as part of the 150th anniversary commemoration of Vande Mataram. Speaking on the occasion, Mr. Dwivedi said that Vande Mataram is not just a song of the freedom movement but a lasting symbol of national unity and integrity. He

highlighted that these different versions of the song, presented in various music styles, will have significant impact on the citizens of the country and will strengthen cultural diversity of the nation.

Talking exclusively to Akashvani News, the CEO said that the countrymen adopted Vande Mataram not only as a song but also a slogan and salutation. He said that this commemoration is an opportunity for the people to rededicate themselves to the nation by listening and also understanding the various aspects of this song.

**(S/B : Gaurav Dwivedi - in GNR whatsapp group)**

Talking to Akashvani News, composer of the two versions, Ustad Johar Ali said that one version of the song is styled in a Carnatic flavour, while the other is rendered in the Hindustani style.

**(S/B: Johar Ali - in GNR whatsapp group)**

**ANKIT/SHIVANG/DRISHTI/ 1658 HRS**

**GAURAV EP-I**

**01-01-2026**

**PIB FACT CHECK - TAX**

The government has debunked a social media account claim that the government has imposed an 85 percent tax on bank transactions exceeding 10 lakh Rupees. The fact check unit of the Press Information Bureau has informed that the claim is fake and Income Tax is levied only on income, not on transactions. The unit further clarified that there is no provision that imposes any kind of tax on bank transactions exceeding 10 lakh rupees in the Income-tax Act. PIB has also urged citizens to stay

cautious of such fake claims and rely only on official sources for information.

**<><>DRISHTI/DIPENDRA/1711 HRS**

**GAURAV EP-I 01.01.2026**

**DEFENCE - VICE CHIEF**

Air Marshal Nagesh Kapoor today assumed charge as the Vice Chief of the Air Staff of the Indian Air Force. The Ministry of Defence in a statement, said during his career spanning over 39 years, the Air Marshal has held a wide range of command, operational, instructional and staff appointments. He has served in important strategic and diplomatic roles, including as Defence Attaché to Pakistan, Assistant Chief of Air Staff (Operations - Strategy), Air Defence Commander at South Western Air Command, Senior Air Staff Officer at Headquarters Central Air Command, and Air Officer-in-Charge Personnel at Air Headquarters. Prior to assuming his present appointment, he served as Air Officer Commanding-in-Chief of Training Command and later South Western Air Command. Air Marshal Kapoor took over from Air Marshal Narmdeshwar Tiwari, who superannuated after completing four decades of distinguished service to the nation.

**<><>PALLAVI/ROHAN/1609 HRS**

**GAURAV EP-I 01-01-2026**

**NHAI- KYV CARDS**

National Highways Authority of India today announced discontinuation of the Know Your Vehicle (KYV) cards for cars for all new

FASTag issuances with effect from 1st of the next month. The Ministry of Road Transport and Highways said the step has been taken to enhance public convenience and eliminate post-activation harassment faced by highway users. It added that KYV will be required only in specific cases where complaints are received and in the absence of any complaint, no KYV will be required for existing car FASTags. The Ministry further said the measure ensures that all vehicle verification is completed upfront, removing the need for repeated follow-ups with customers after FASTag activation.

**<><>DRISHTI/SUPARNA/1726 HRS**

**GAURAV** **EP-I**

**01.01.2026**

**RAJNATH - DRDO DAY**

Defence Minister Rajnath Singh has said that the decisive role played by DRDO-developed weapons during Operation Sindoor stands as a testament to the organisation's commitment to safeguarding national interests. During his visit to the DRDO Headquarters in New Delhi today on the occasion of its 68th Foundation Day, Mr Singh commended DRDO for bolstering India's indigenous capabilities by equipping the Armed Forces with state-of-the-art technologies. He said that DRDO's equipment worked seamlessly during the operation, boosting the morale of the soldiers.

Mr Singh expressed confidence that DRDO will play a crucial role in the creation of the Sudarshan Chakra, as announced by Prime Minister Narendra Modi. Under this initiative, DRDO is responsible for equipping

vital installations with an air defence system to ensure complete aerial protection over the next decade. Highlighting the importance of air defence in modern warfare, as witnessed during Operation Sindoor, Mr Singh said he was confident that DRDO would work wholeheartedly to achieve this goal at the earliest. The Defence Minister called upon DRDO to continue progressing in sync with the rapidly evolving technological ecosystem and to develop products that remain relevant to changing times. He urged the organisation to maintain its focus on innovation and to identify more areas that can enhance private sector participation.

During the meeting, the Defence Minister was briefed by Secretary, Department of Defence Research and Development and Chairman DRDO, Dr Samir V. Kamat, on the ongoing research and development activities, the organisation's achievements in 2025, initiatives to promote industry, start-ups and academia, and the roadmap for 2026. He was also apprised of major targets set for 2026 and the various reforms being undertaken to improve the organisation. Minister of State for Defence Sanjay Seth along with Directors General, Corporate Directors, and other senior DRDO scientists and officials were also present on the occasion.

**<><>PALLAVI/1617 HRS**

**BS** **DP-I** **01.01.2026**

**RAJNATH - B'DESH HIGH COMMISSION**

Defence Minister Rajnath Singh today visited the High Commission of Bangladesh in New Delhi. In a social media post, the Defence Minister said that he signed the condolence book expressing country's profound sorrow at the passing of former Bangladesh Prime Minister and BNP Chairperson

Begum Khaleda Zia. He added that the nation's thoughts are with her family and the people of Bangladesh.

**<><>ADARSH/1340**

**BS DP-I 01.01.2026**

**BSNL-VO WIFI**

Bharat Sanchar Nigam Limited (BSNL) today announced the nationwide roll-out of Voice over WiFi (VoWiFi), also known as Wi-Fi Calling services. The Ministry of Communications said, this service will now be available to all BSNL customers across every telecom circle in the country, ensuring seamless and high-quality connectivity in challenging environments. It said that VoWiFi enables customers to make and receive voice calls and messages over a Wi-Fi network, ensuring clear and reliable connectivity in areas with weak mobile signal including homes, offices, basements, and remote locations. The Ministry said that this service is particularly beneficial in rural and remote areas.

**<><><> SHIVANG/ 1309 HRS**

**BS DP-I 01-01-2026**

**VAISHNAW-VANDE BHARAT**

Railways Minister Ashwini Vaishnaw has announced that the country's first Vande Bharat sleeper train will operate between Guwahati and Kolkata soon. Addressing a press conference in New Delhi today, Mr Vaishnaw said

that Prime Minister Narendra Modi will inaugurate this train within the next 15 to 20 days. He said, Indian Railways has successfully completed the final high-speed trial of the indigenously designed and manufactured Vande Bharat Sleeper Train. He said the 16-coach sleeper train has been developed to cater to long-distance travel ranging from one thousand to one thousand five hundred kilometres. Mr Vaishnaw said, the train is equipped with state-of-the-art passenger amenities, including comfortable sleeper berths, automatic doors and modern toilets. The Minister said, the fare for this Vande Bharat sleeper train will be around two thousand 300 rupees with food for third AC, three thousand rupees for 2nd AC and three thousand 600 rupees for 1st AC.

**(S/B- Ashwini Vaishnaw)**

**<><>DIPENDRA/PH/AKSHIT/1338**

**GAURAV DP-I 01-01-2026**

**IND PAK NUCLEAR LIST**

India and Pakistan today exchanged the list of Nuclear Installations and facilities covered under the Agreement on the prohibition of Attack against Nuclear Installation and Facilities between both countries. The list was exchanged through diplomatic channels simultaneously at New Delhi and Islamabad. In a statement the Ministry of External Affairs said that, as per the agreement, both the countries inform each other of the nuclear installations and facilities on 1st of January every year. The Agreement was

signed on 31st December 1988 and entered into force on 27 January 1991. This is the 35th consecutive exchange of such lists between the two countries.

**ANKIT/AKSHIT/1521 HRS**